స్వచ్ఛ సుందర చల్లపల్లికి 4000 రోజులు



తెల్లవారుజామున వీధులను శుభ్రం చేస్తూ..



ఎన్.టి.ఆర్.పార్కు టాయిలెట్ వద్ద డాక్టర్ టి.పద్మావతి, కార్యకర్తలు

చల్లపల్లి, న్యూస్‌టుడే

స్వచ్ఛ సుందర చల్లపల్లి శుక్రవారానికి 4000 రోజుల మైలురాయిని చేరింది. 2014 నవంబరు 12న ప్రారంభమైన ఈ స్వచ్ఛంద ఉద్యమం డాక్టర్ డీఆర్‌కే ప్రసాద్, డాక్టర్ టి.పద్మావతిల సారథ్యంలో వెన్నంటి నిలిచిన కార్యకర్తల శ్రమతో నిర్విరామంగా కొనసాగుతోంది. రోజూ తెల్లవారుజామున 4.15 గంటలకు ప్రారంభమయ్యే స్వచ్ఛ సంకల్ప కార్యాచరణ ఉదయం 6.30 గంటల వరకు కొనసాగుతుంది. 4 వేల రోజులుగా సారథులు, కార్యకర్తల స్వేదంతో చల్లపల్లిలో ఎన్నో మార్పులు వచ్చాయి. గ్రామంలో అపరిశుభ్రత ఆనవాళ్లను తొలగించి అందమైన పరిసరాలను తీర్చిదిద్దారు. గ్రామంలోని డంపింగ్‌యార్డు, శ్మశానాన్ని అద్భుతమైన ఉద్యానవనంలా మార్చారంటే వారికష్టం ఎంత ఉందో అర్థంచేసుకోవచ్చు. ప్రధాన రహదారులకు పేవర్ టైల్స్ సొబగులు అద్దారు. పార్కులు, బస్టాండ్ అభివృద్ధి చేయడంతోపాటు ప్రజావసరాలను గుర్తించి చల్లపల్లి ఎన్.టి.ఆర్.పార్కు, ప్రధాన సెంటర్, నాగాయలంక రహదారుల్లో అధునాతన మరుగుదొడ్లు ఏర్పాటు చేసి బహిరంగ మల, మూత్ర విసర్జనకు స్వస్తి పలికేలా చేశారు. గ్రామంలోని కొన్ని వీధుల్లో భూగర్భ డ్రెయినేజీని అభివృద్ధి చేయడంతోపాటు పద్మావతి బజారును ఆహ్లాదకర ఉద్యానవనంలా తయారు చేశారు. గ్రామానికి అనుసంధానంగా ఉన్న పలు రహదారులకు ఇరువైపులా మొక్కలు నాటి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని సంరక్షించారు.

రైతులు అధైర్య పడొద్దు


అంగలూరులో వరి పైరును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాము


పంట నష్టంపై వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే బుద్ధప్రసాద్

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: తుపాన్‌తో జరిగిన పంట నష్టాన్ని ప్రతి రైతు తప్పనిసరిగా నమోదు చేయించుకోవాలని, ప్రతి రైతునూ సీఎం చంద్రబాబు తప్పక ఆదుకుంటారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. మండలంలో గురువారం తుపాన్‌తో దెబ్బతిన్న వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనకు రైతులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. నష్టపోయిన పంటకు పరిహారం అందించాలని కోరగా.. ఇప్పటికే సీఎం చంద్రబాబు హెక్టారుకు రూ.20 వేలు అందజేస్తామని ప్రకటించారని, రైతులు ధైర్యంగా ఉండాలన్నారు. డ్రెయిన్లలో నీరు ఎగదన్నుతోందని రైతులు చెప్పడంతో ఆయన ఫోన్‌లో డ్రెయినేజీ, ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి సమన్వయంతో పని చేసి అన్నదాతలకు న్యాయం చేయాలని సూచించారు.

గుడివాడ, న్యూస్‌టుడే: తుపాను కారణంగా రామనపూడిలో పాడైన పంట పొలాలను ఎమ్మెల్యే వెనిగండ్ల రాము గురువారం పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు అధైర్య పడొద్దని, ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. రైతుల నష్టాన్ని అధికారులు సరిగా అంచనా వేసి, వారికి సాయం అందించడానికి తగిన చర్యలు ఏవైనా ఉంటే సూచించాలన్నారు.

పరిహారంపై ముఖ్యమంత్రితో మాట్లాడతా.. మోపిదేవి: అర్నబ్ తుపానుతో దెబ్బతిన్న పంటలను ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ గురువారం కోసూరుపాలెంలో పరిశీలించారు. నష్టం వివరాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. అన్నివిధాలా ఆదుకుని, నిలదొక్కుకునేలా పరిహారం విషయమై ముఖ్యమంత్రితో చర్చిస్తామన్నారు. అరటి తదితర పంటలకు అపారనష్టం కలిగిందన్నారు.

ప్రభుత్వం ఆదుకుంటుంది: విక్కుర్తి.. తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి విక్కుర్తి శ్రీనివాసరావు కె.కొత్తపాలెంలో దెబ్బతిన్న కంద, ఉద్యాన పంటలను పరిశీలించారు. రైతులు అధైర్యపడవద్దని, ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.


మచిలీపట్నం: జిల్లా కోర్టు కూడలి నుంచి లక్ష్మీటాకీసు సెంటరుకు వెళ్లే రోడ్డులో వాహనదారుల ఇక్కట్లు


మచిలీపట్నం రూరల్: నెలకుర్రులో నీటమునిగిన పొలాలు


మచిలీపట్నం: సాయిబాబా ఆలయం చుట్టూ నీరు


చల్లపల్లి మండలం నడకుదురులో నేలకొరిగిన అరటితోట


అవనిగడ్డ గ్రామీణం: రామచంద్రపురం ఆయకట్టులో ముంపులో వరి పైరు


గుడివాడ ఎస్‌పీఎస్ పురపాలక ఉన్నత పాఠశాల ఆవరణలో ఇలా..

వీడని ముంపు కష్టాలు

జిల్లాపై తీవ్ర ప్రభావం చూపిన అర్నబ్ తుపాన్


అవనిగడ్డ ఉప ఖజానా కార్యాలయం లోపలకు చేరిన వర్షపు నీరు

మచిలీపట్నం కార్పొరేషన్, పెడన, బంటుమిల్లి, కృత్తివెన్ను, అవినగడ్డ, చల్లపల్లి, గుడివాడ, న్యూస్‌టుడే: అర్నబ్ తుపాను ప్రభావం బందరు నగరంపై తీవ్రంగా పడింది. ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల్లో ఇప్పటికీ ముంపు వీడకపోవడంతో ప్రజలు అసౌకర్యానికి గురవుతున్నారు. జిల్లా కోర్టు సెంటరు కూడలి, లక్ష్మీటాకీసు సెంటరు నుంచి బైపాస్ రోడ్డు లాంటి ప్రధాన రహదారుల్లో కూడా గురువారం ఉదయం కూడా నీళ్ల తిష్ఠ వేయడంతో రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఆర్టీసీ కాలనీ, లక్ష్మణరావుపురం, విశ్వబ్రాహ్మణ కాలనీ, ఎన్‌జీవోస్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, సుందరయ్యనగర్‌లాంటి లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు తొలగలేదు. పలుచోట్ల యంత్రాలతో పూడిక తొలగించడంతో పాటు మురుగుదిగువకు పారేలా తాత్కాలిక ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణంలో ఇంజిన్‌ద్వారా తోడుతున్నా పల్లంగా ఉండటంతో ఎగువ నుంచి వచ్చేమురుగా అక్కడికి చేరుతోంది. ప్రధాన డ్రెయిన్ల నుంచి అవుట్‌ఫాల్ వరకు మురుగు పొంగి ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాల్లో ఈ సమస్య ఉత్పన్నమయ్యింది. పెడన నియోజకవర్గంపై కూడా తుపాన్ ప్రభావం తీవ్రంగా కన్పించింది. ☛ మచిలీపట్నంతో పాటు వివిధ ప్రాంతాల్లో గురువారం రాత్రికి కూడా విద్యుత్తు సరఫరా పునరుద్ధరణ కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సెల్‌ఫోన్లకు సిగ్నల్స్ కూడా సక్రమంగా లేక పోవడంతో అసౌకర్యానికి గురయ్యారు. కృత్తివెన్ను, బంటుమిల్లి మండలాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది.

సెల్ ఛార్జింగ్‌కు రూ.10.. తాగునీటి డబ్బా రూ.50

బంటుమిల్లి, న్యూస్‌టుడే: బంటుమిల్లి మండలంలోని 20 పంచాయతీల్లో గురువారం రాత్రి కూడా విద్యుత్తు సరఫరా పునరుద్ధరించలేదు. ఆ శాఖ అధికారులు, సిబ్బంది విద్యుత్తు రేయింబవళ్లు కృషి చేస్తున్నారు. మరోపక్క ప్రైవేటు శుద్ధ జల కేంద్రాల నిర్వాహకులు రూ.10 ఉండే 20 లీటర్ల తాగునీటిని రూ.50 విక్రయిస్తున్నారు. సెల్ ఫోన్ ఛార్జింగ్ పెట్టుకోవడానికి ప్రజలు గంటకు రూ.10 చొప్పున ప్రైవేటు వ్యక్తులకు చెల్లిస్తున్నారు. పంచాయతీల పరిధిలో కూలిన చెట్లను తొలగించేందుకు కొంతమంది చెట్టుకు రూ.2 వేలు వరకు చెల్లిస్తున్నారు.

విద్యుత్తు పునరుద్ధరణలో జాప్యంపై కలెక్టర్ ఆగ్రహం


అధికారులను ప్రశ్నిస్తున్న కలెక్టర్ బాలాజీ

కలెక్టరేట్ (మచిలీపట్నం), పెడన, న్యూస్‌టుడే: అర్నబ్ తుపాను కారణంగా నిలిచిన విద్యుత్తు సరఫరా పునరుద్ధరణలో చోటుచేసుకున్న జాప్యంపై కలెక్టర్ డీకే బాలాజీ ఆ శాఖాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తుపాను ప్రభావంతో మచిలీపట్నం నగర పరిధిలోని 11 కేవీకి చెందిన ఐదు ఫీడర్లలో దాదాపు 15,000 మంది వినియోగదారులకు సరఫరా నిలిచిపోయింది. పెడనలో 33 కేవీ లైన్ నిలిచిపోయింది. గురువారం నాటికి పునరుద్ధరణ పనులు పూర్తి కాకపోవడంతో కలెక్టర్ స్వయంగా మచిలీపట్నం, పెడన ప్రాంతాల్లో చేపట్టిన పనులను స్వయంగా పరిశీలించారు. ఎట్టిపరిస్థితుల్లో అన్ని ప్రాంత్రాలకు విద్యుత్తు సరఫరా చేయాల్సిందేనని స్పష్టం చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని మరింత బాధ్యతతో సమన్వయంతో వేగంగా పనులు పూర్తిచేయాలని ఆదేశించారు. అదనపు సిబ్బంది, పరికరాలు, సామగ్రి వినియోగించుకోవాలని చెప్పారు. ఒంగోలు నుంచి అదనపు సిబ్బందితో కూడిన బృందాలు చేరుకోనున్నాయని, వారి సహకారంతో పూర్తి స్థాయిలో విద్యుత్తు సరఫరా పునరుద్ధరిస్తామని ఆ శాఖ అధికారులు కలెక్టర్‌కు వివరించారు. పెడన నియోజకవర్గం మొత్తం మూడ్రోజులుగా అంధకారంలో ఉందని అయినప్పటికీ పనులు వేగవంతం చేయలేదని కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం నాటికి పూర్తి స్థాయిలో సరఫరా కొనసాగాలని ఎస్ఈను ఆదేశించారు. నియోజకవర్గ ప్రత్యేకాధికారి పోతురాజు, తహసీల్దార్ వహీదారెహ్మాన్‌లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అవసరమైతే రాత్రి వేళల్లో కూడా పనులు చేపట్టాలన్నారు.

డిగ్రీ పరీక్షల నోటిఫికేషన్ విడుదల

రుద్రవరం (మచిలీపట్నం రూరల్), న్యూస్‌టుడే: కృష్ణా విశ్వవిద్యాలయం పరిధిలోని అనుబంధ డిగ్రీ కళాశాలల డిగ్రీ పరీక్షల నోటిఫికేషన్‌ను అధికారులు గురువారం విడుదల చేశారు. యూజీ 3, 5, 7వ సెమిస్టర్ రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షలు డిసెంబర్ 14వ తేదీ నుంచి జరుగుతాయని పరీక్షల నియంత్రణాధికారి డా.పి.వీరబ్రహ్మాచారి తెలిపారు. నవంబర్ 4వ తేదీ నుంచి 19వ తేదీ వరకు పరీక్షల ఫీజు ఆన్‌లైన్‌లో సంబంధిత కళాశాలల ప్రిన్సిపాళ్ల ద్వారా చెల్లించాల్సి ఉంటుందన్నారు. రూ.5 వేల ఆలస్య రుసుముతో డిసెంబర్ 10వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఇతర వివరాలకు విశ్వవిద్యాలయం వెబ్‌సైట్‌లోని నోటిఫికేషన్ చూడాలని సూచించారు.

పి. నైనవరంలో పంటలు పరిశీలించిన కలెక్టర్

నున్న, న్యూస్‌టుడే: అర్నబ్ తుపాను ప్రభావంతో కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వరి రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. గురువారం విజయవాడ రూరల్ మండలం పి. నైనవరంలో వరి పొలాలను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విద్యాలయం గరికిపాడు పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా.ఏ.సుబ్బరామిరెడ్డి, కేవీకే సీనియర్ శాస్త్రవేత్త డా.ఎం.రవికిశోర్ తదితరులు కలెక్టర్ జి.లక్ష్మీశతో కలిసి పరిశీలించారు. పొలాల్లో నిలిచిన నీటిని కాలువల ద్వారా తొలగించాలని సూచించారు. అవసరమైన తెగుళ్ల నివారణ మందులను వ్యవసాయ అధికారుల సూచనలు మేరకు వినియోగించాలన్నారు.

సూత్రధారులెవరో నాకు తెలీదు

కస్టడీలో వెల్లడించిన నిందితుడు అనిష్‌ఖాన్

ఈనాడు, అమరావతి: తనకు సైబర్ మోసాల్లో నగదు లావాదేవీలకు సంబంధించి ఇంకా పైవ్యక్తులెవరో తనకు తెలియదని నిందితుడు అనిష్‌ఖాన్ విచారణలో చెప్పాడు. కేవలం టెలిగ్రామ్ యాప్‌లోనే పరిచయమని, మోసాల్లోని సొమ్మును వారిచ్చిన ఖాతాలకు బదిలీ చేయడం వరకే తన పని అని వెల్లడించినట్లు తెలిసింది. తమ ఖాతాల ద్వారా లావాదేవీలు నిర్వహించేందుకు ముందుకొచ్చిన వారిని తీసుకొచ్చి హోటల్‌లో ఉంచుతామన్నాడు. వారికి అయ్యే అన్ని ఖర్చులకు తమకు డబ్బులు వచ్చేవన్నాడు. డిజిటల్ అరెస్టు కేసులో ముగ్గురు నిందితుల కస్టడీ ఒకరోజు ముందుగానే ముగిసింది. నిందితులు అనిష్‌ఖాన్, ఐజర్ ఆలం, రెహ్మాన్‌లకు కోర్టు ఈనెల 30వ తేదీ వరకు కస్టడీ ఇచ్చింది. వీరి విచారణ ముగియడంతో గురువారం సాయంత్రం వైద్య పరీక్షల అనంతరం కోర్టులో న్యాయాధికారి ఎదుట హాజరుపర్చారు. ముగ్గురికి వచ్చే నెల 12 వరకు రిమాండ్ విధిస్తూ న్యాయస్థానం ఉత్తర్వులిచ్చింది. దీంతో వీరిని కారాగారానికి తరలించారు.

గుడివాడ ఎంఎల్ఎస్ పాయింట్లో విజిలెన్స్ దాడులు

750 బస్తాల తేడా గుర్తించిన అధికారులు

గుడివాడ, న్యూస్‌టుడే: పౌర సరఫరాల శాఖకు చెందిన గుడివాడ మండల లెవల్ స్టాకు పాయింట్(ఎంఎల్ఎస్)లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం రాత్రి దాడులు చేశారు. పీడీఎస్ డీటీ విజయలక్ష్మి, విజిలెన్స్ అధికారులు కలిసి గోదాములో విస్తృత తనిఖీలు చేశారు. ఈసందర్భంగా గోదాములో ఉండాల్సిన సరకు, ఆన్‌లైన్‌లో అధికారులు చూసిన సరకుకు మధ్య వ్యత్యాసం కన్పించింది. అధికారులు భారీగా వ్యత్యాసం గుర్తించారని సమాచారం. సుమారు 750 బస్తాల వ్యత్యాసం ఉందని గుర్తించినట్లు చెబుతున్నారు. దాడులకు వచ్చిన అధికారులు మాత్రం తనిఖీలు పూర్తి నివేదిక జిల్లా అధికారులకు సమర్పించడం జరుగుతుందని చెబుతున్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 251 చికెన్ స్కిన్‌లెస్ - 284.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 142, 151, 162 చికెన్ విత్ స్కిన్ - 270 చికెన్ స్కిన్‌లెస్ - 280.

పాముకాటుతో మహిళ మృతి

గుడ్లవల్లేరు, న్యూస్‌టుడే: పాముకాటుతో మహిళ ప్రాణాలు కోల్పోయారు. మండలంలోని విన్నకోట శివారు జేమ్స్‌పేటకు చెందిన కాగిత దుర్గాభవాని(34) గురువారం ఉదయం లేచి తుపాన్, వర్షాలతో అపరిశుభ్రంగా మారిన ఇంటి పరిసరాలను శుభ్రం చేసుకుంటుండగా ఒకసారిగా పాము వచ్చి కాటు వేయడంతో ఆమె అపస్మారకస్థితికి చేరుకున్నారు. దీంతో ఆమెను తొలుత గుడ్లవల్లేరు, తర్వాత గుడివాడ ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతురాలికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. ఎస్ఐ సురేశ్‌బాబు కేసు నమోదు చేశారు.


ఒరిగిన వరి పొలాల్లో నీటిని బయటకు తీసేయండి


కురుమద్దాలిలో పంటను పరిశీలిస్తున్న అధికారులు, శాస్త్రవేత్తలు

పామర్రుగ్రామీణం, అవనిగడ్డ, నాగాయలంక, అవనిగడ్డ గ్రామీణం, మోపిదేవి, కోడూరు, న్యూస్‌టుడే: కోతకు సిద్ధంగా ఉండి అధిక వర్షాలు, ఈదుర గాలుల కారణంగా నేల ఒరిగిన వరి పొలాల నుంచి వీలైనంత వరకు నీటిని బయటకు తీసివేయాలని జిల్లా వ్యవసాయాధికారిణి కె.జ్యోతిరమణి అన్నారు. గురువారం మండలంలో పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఒరిగిన వరి దుబ్బులను పైకి లేపి జడలు కట్టాలని, లీటరు నీటికి ఐదు శాతం ఉప్పు నీటి ద్రావణాన్ని కలిపి పిచికారి చేయడం ద్వారా వరి గింజలు మొలకెత్తకుండా నివారించుకోవచ్చన్నారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు ఎస్.వి.ఎస్.గోపాలస్వామి, యు.విజయభాస్కర్‌రెడ్డి, కె.లహరి మాట్లాడుతూ వర్షం తగ్గాక ఎండ తీవ్రత ఎక్కువగా ఉండి ఎండాకు తెగులు కనిపిస్తే ప్లాంటినోమైసిన్, కోసైడ్ మందులను పిచికారీ చేయాలన్నారు. మానిపండు తెగులు నివారణకు ప్రాపికొనజల్ పిచికారీ చేస్తే సరిపోతుందన్నారు.

❖ నాగాయలంక, అవనిగడ్డ, కోడూరు, మోపిదేవి మండలాల్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు దుర్గాప్రసాద్, ఎస్.రాజమణి, కె.నాగేంద్ర, వెంకటలక్ష్మి, రేవతి పర్యటించి రైతులకు సూచనలు చేశారు.

అయ్యప్ప ఆలయ అభివృద్ధికి రూ.10 లక్షల విరాళం


చెక్కు అందజేస్తున్న దాత సుబ్రహ్మణ్యం

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు ధర్మకోనేరు చెరువు వద్ద నిర్మించిన అయ్యప్పస్వామి దేవాలయానికి బొమ్మలూరు దీపక్ నెక్సజెన్ ఎండీ అడుసుమిల్లి వెంకటసుబ్రహ్మణ్యం రూ.10 లక్షలు విరాళమిచ్చారు. గురువారం తన పుట్టినరోజు సందర్భంగా ఆలయ నిర్మాణకర్తలు గూడపాటి రత్నశేఖర్, తుమ్మల నారాయణ, కొల్లి వెంకట్రావు తదితరులకు చెక్కు అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. కొయ్యూరు మాజీ ఉపసర్పంచి గోగినేని బ్రహ్మాజీ పాల్గొన్నారు.

పంజాబ్ నేషనల్ బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) ...విశ్వాసానికి మరోపేరు

CO- SAM (స్ట్రెస్డ్ అస్సెట్ మేనేజ్‌మెంట్) (డి.నెం.9-35, కాపూరి టవర్స్, కామయ్య తోపు, కానూరు, విజయవాడ-520007). మొబైల్ నెం.: 6362844637 ఈ-మెయిల్: coandhrarec@pnb.bank.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు వేలం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని రూలు 8(6) r/w 9(1) నిబంధనలతో చదువబడే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం నోటీసు

ఇందుమూలముగా నోటీసు జారీచేస్తూ, యావన్మంది ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) & హామీదారు(లు)కు నోటీసు జారీచేస్తూ తెలియజేయునది ఏమనగా, దిగువ సెక్యూర్డు క్రెడిటార్ గారికి తనఖా ఉంచిన / ఛార్జిలో ఉన్న స్థిరాస్తులను నిర్మాణాత్మకంగా / భౌతికంగా / లాంచనాత్మకంగా బ్యాంకు అధీకృత అధికారిగారు సెక్యూర్డు క్రెడిటార్ గారు స్వాధీనత తీసుకుని వాటిని **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నదో అదే పద్ధతిపై"** దిగువ పట్టికలో తెలిపిన తేదీలలో బ్యాంకు/సెక్యూర్డు క్రెడిటార్ గారు సదరు ఋణగ్రహీత(లు), హామీదారు(లు) నుండి రావలసిన బకాయిలను వసూలు నిమిత్తం ఈ నోటీసు జారీచేస్తున్నారు. ప్రతి ఆస్తికి ఎదుట దిగువ పట్టికలో రిజర్వు ధర & ధరావత్తు వివరములు తెలుపబడినవి.

ఇ-వేలం తేది, సమయం : 03-12-2026
ఉ॥ గం॥ 11.00 నుండి సా॥ గం॥ 4.00 వరకు

బయానా చెల్లింపునకు ఆఖరు తేదీ: 03.12.2026, సాయంత్రం గం॥ 04.00ల లోపు

ఋణగ్రహీత పేరు / బ్యాంకుకు మొత్తం బకాయిలు: శ్రీమతి బడుగు నాగ మల్లేశ్వరి & శ్రీ బడుగు సాంబశివరావు & 21256016000048

1) శ్రీమతి బడుగు నాగ మల్లేశ్వరి (ఋణగ్రహీత), 1-99, వేల్పూరు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521104. 2) శ్రీ బడుగు సాంబశివరావు (సహ-ఋణగ్రహీత), 1-99, వేల్పూరు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521104. 3) శ్రీమతి ఛాయా లక్ష్మి చెన్నుబోయిన (హామీదారు), 1-166, వేల్పూరు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521104. 4) శ్రీమతి ఛాయా లక్ష్మి చెన్నుబోయిన (హామీదారు), 1-99, వేల్పూరు, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-521104.

బ్రాంచ్ ఆఫీస్: గన్నవరం (219320)

సర్ఫేసి చట్టం 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు తేది.: 25.06.2026

సర్ఫేసి చట్టం 2002 యొక్క సెక్షన్ 13(4) క్రింద డిమాండ్ నోటీసు తేది.: 01.09.2026

లాంఛనాత్మక స్వాధీన తేదీ : తేది.01.09.2026

బకాయి : తేది.30-09-2026 నాటికి బకాయి రూ.8,20,560.86 పై. + తదుపరి వడ్డీ, ఛార్జీలు, వ్యయాలు మరియు ఇతర ఖర్చులు.

తనఖా చేసిన సెక్యూరిటీ / ఆస్తి వివరాలు / యజమాను(లు) పేరు (తనఖా చేసిన ఆస్తి(లు): (తనఖాలో ఉన్న చరాస్తులు): రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.5690/2016, తేదీ 27.10.2016 ప్రకారం మరియు రిజిస్టర్డ్ MOD నెం.1082/2017, తేదీ 23.03.2017 ప్రకారం బడుగు నాగ మల్లేశ్వరి గారి పేరున గల స్థిరాస్తి వివరాలు: కంకిపాడు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలో, కృష్ణా జిల్లా, కంకిపాడు మండలం, వేల్పూరు గ్రామం & పంచాయితీ పరిధిలోని, డోర్ నంబర్ 2-106 సమీపంలో, ఆర్.యస్.నెం.254/2ఎ లో ఉన్న 154.11 చదరపు గజాల విస్తీర్ణం గల ఆస్తినకు హద్దులు: ఉత్తరం: పంట కాలువ, దక్షిణం: పంచాయితీ బజారు, తూర్పు: చిత్తూరి లెనిన్ బాబు ఆస్తి, పడమర: నువ్వుల చిన్న ఆస్తి.

రిజర్వు ధర : రూ.19,30,000/- ధరావత్తు : రూ.1,93,000/-

బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-

సెక్యూర్డ్ క్రెడిటార్స్‌కు తెలిసిన మేరకు ఋణభారముల వివరాలు : ఋణ భారములు ఏమి లేవు.

ఇ-వేలం నియమ నిబంధనలు :

1) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 లోని నియమ & నిబంధనలను అనుసరించి దిగువ తదుపరి తెలిపిన నిబంధనలను అనుసరించి అమ్మకం జరుపబడును.
2) ఆస్తులను 'ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే పద్ధతి, అక్కడ ఏమున్నవో అదే పద్ధతిపై' విక్రయించబడతాయి.
3) అధీకృత అధికారి గారి వద్దగల షెడ్యూలులోని సెక్యూర్డు ఆస్తికి సంబంధించిన ఉత్తమ వివరముల మేరకు తెలుపబడినవి. కాని సదరు వివరములలోని తప్పులకు, తప్పుడు వివరములకు, వదిలివేయబడుటలకు అధీకృత అధికారి గారు సమాధానం తెలుపవలసిన అవసరం లేదు.
4) అమ్మకం ఇ-వేలం పోర్టల్ https://baanknet.com ద్వారా ఆన్‌లైన్‌లో దిగువ సంతకందారు తేది.03-12-2026, ఉదయం గం.11-00 ల నుండి సాయంత్రం గం.4-00 ల వరకు నిర్వహించెదరు.
5) అమ్మకం యొక్క పూర్తి వివరములతో నియమ నిబంధనల కొరకు దయజేసి https://baanknet.com & www.pnbindia.in వెబ్‌సైటులు చూడవలెను.

సర్ఫేసి చట్టం 2002 లోని రూలు 8(6) r/w 9(1) ప్రకారం చట్టబద్ధమైన అమ్మకం ప్రకటన

తేదీ : 27-10-2026, ప్రదేశం: విజయవాడ సం/- అధీకృత అధికారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్

జంతు సంరక్షణకు రైతులు, పశువైద్యుల సమన్వయం ముఖ్యం


మాట్లాడుతున్న వెటర్నరీ అనాటమిస్ట్ శాస్త్రవేత్త

గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే: జంతువుల సంరక్షణ, వ్యాధుల నివారణలో ఎదురయ్యే సమస్యలు, పశుసంపదను కాపాడేందుకు రైతులు, పశువైద్యులు సమన్వయంతో సమిష్టిగా కృషి చేయాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. గన్నవరం మండలం కేసరపల్లిలో ఆసియా వెటర్నరీ అనాటమిస్టుల సంఘ వార్షిక సదస్సు రెండోరోజు గురువారం కొనసాగింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పశుసంపద తగ్గుముఖం పట్టిందని, అందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పశువైద్య బృందం సమాలోచనలు చేసింది. సుస్థిర బయోమెడికల్ పరిశోధన, జంతు ఆరోగ్యం 'వన్‌హెల్త్' విధానంపై వ్యక్తిగత అభిప్రాయాలను సదస్సులో ప్రస్తావించారు. జంతు సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స, రోగాల నివారణ తదితర అంశాలపై ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. పశువైద్య విజ్ఞాన విభాగం నిపుణుడు డా. సురేశ్‌కుమార్, వెటర్నరీ అనాటమిస్ట్ సీనియర్ వైద్యులు డా. బెల్లాక్రుజానా, ఐఏవీఏఎస్ అధ్యాపకులు పీవీఎస్. కిశోర్, డా.ఎల్.ఎస్. దాస్, వెటర్నరీ కళాశాల అసోసియేట్ డీన్ వై.నాగమల్లీశ్వరి, డా.తోమర్, డా.శేషయ్య పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వృద్ధురాలి దుర్మరణం


అమృతం (పాత చిత్రం)

గూడూరు, న్యూస్‌టుడే: విద్యుదాఘాతంతో వృద్ధురాలు మృతి చెందిన సంఘటన గూడురు మండలం మల్లవోలు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల మేరకు.. స్థానిక ఎస్సీవాడకు చెందిన కంచర్ల అమృతం(64) ఇంటి వద్ద పని చేసుకుంటున్న సమయంలో అదే ప్రాంతంలో విద్యుత్తు తీగ తగిలి విద్యుదాఘాతానికి గురై మృతి చెందారు. గ్రామంలో సరఫరా లేనప్పటికీ పరిసర ప్రాంత ఇళ్లల్లో ఉన్న ఇన్వర్టర్ల నుంచి విద్యుత్తు సరఫరా కావడంతో ఆమె మృతి చెందినట్లు స్థానికులు భావిస్తున్నారు.

ఉగ్ర లింకుల కేసులు విశాఖ ఎన్ఐఏ కోర్టుకు బదిలీ

ఈనాడు, అమరావతి

ఉగ్ర లింకుల కేసులు విశాఖపట్నంలోని ఎన్ఐఏ కోర్టుకు బదిలీ అయ్యాయి. అన్నమయ్య జిల్లా రాయచోటి, విజయవాడలో బయటపడిన ఈ కేసులు ప్రస్తుతం బెజవాడలోని ఎంఎస్‌జే కోర్టులో విచారణ జరుగుతున్నాయి. వీటిని ఎన్ఐఏ దర్యాప్తు చేస్తోంది. అన్నమయ్య జిల్లా రాయచోటిలో అబూ బకర్ సిద్ధిఖీ ఎలియాస్ షేక్ అమానుల్లా, షేక్ మన్సూర్ ఎలియాస్ విజయ్‌కుమార్ ఎలియాస్ మహ్మద్ అలీ.. మకాం వేసి రహస్యంగా ఉగ్ర కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. ఇదే జిల్లా గాలివీడుకు చెందిన యువతిని అలి వివాహం చేసుకున్నాడు. ఎవరికీ అనుమానం రాకుండా చీరల వ్యాపారం చేశాడు. గత ఏడాది జూన్‌లో ఐబీ (ఇంటెలిజెన్స్ బ్యూరో), తమిళనాడు ఏటీఎస్ (యాంటీ టెరరిస్ట్ స్క్వాడ్) పోలీసులు వీరి ఇళ్లపై దాడి చేసి ఇద్దరిని అరెస్టు చేశారు. పెద్దఎత్తున పేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

☛ విజయవాడలో వెలుగుచూసిన ఉగ్రలింకుల కేసులో ఈ ఏడాది మార్చి 23న విజయవాడ రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. తర్వాత ఎన్ఐఏకు బదిలీ అయింది. విజయవాడ సహా పట్నా, దిల్లీ, పశ్చిమ బెంగాల్, బిహార్, కర్ణాటక, తెలంగాణలో ఉగ్రవాదుల సానుభూతిపరులు 12 మందిని విజయవాడ పోలీసులు, సీఐ సెల్ అరెస్టు చేసింది. వీరిలో ఒకరు మైనర్ ఉన్నారు. మైనర్‌కు బెయిల్ మంజూరైంది. 11 మంది రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో ఉన్నారు. వీరు సామాజిక మాధ్యమాల ద్వారా జిహాదీ భావజాలాన్ని వ్యాపింపజేశారు. ఉగ్ర సంస్థ ఐసిస్‌లో వీరు సభ్యులుగా చేరారు. ఇన్‌స్టాగ్రామ్ ద్వారా భారత్‌లో ఐసిస్ కార్యకలాపాలను విస్తరించేందుకు కుట్ర పన్నారు. పలువురు యువకులను జిహాదీ భావజాలం వైపు ఆకర్షితులను చేశారు. రెండు కేసుల్లోనూ ఎన్ఐఏ ఇప్పటికే అభియోగపత్రాలు దాఖలు చేసింది. ఇటీవల విశాఖపట్నంలో ఎన్ఐఏ కేసుల విచారణ కోసం ప్రత్యేక న్యాయస్థానం ఏర్పాటైంది. ఈ కేసులను విచారిస్తున్న కోర్టు న్యాయాధికారి సునీల్ కుమార్.. రికార్డులను ఎన్ఐఏ కేసులు విచారించే విశాఖలోని ప్రత్యేక కోర్టుకు బదిలీ చేశారు.

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU Classifieds

FINANCIAL SERVICES

లేక్ ల్యాండ్ CO. అన్ని ప్రాపర్టీ, LAP, బిజినెస్, వ్యవసాయ, టేకోవర్ పర్సనల్, గ్రూప్ లోన్లు @ 7% వడ్డీ నుండి ఏజెంట్లు కావలెను. మంచి కమీషన్ 8961920779

REAL ESTATE

PLOT FOR SALE

Gated community CRDA / RERA approved plots on Peddapulipaka-Chodavaram Main Road, within 7 KM / 15 minutes from Benz Circle, Vijayawada. Contact: 9966116668 / 9550435888

TO LET

కృష్ణలంక సబ్‌వే దగ్గర, SBI రోడ్ గుండుకోటయ్య వీధి ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు & ఆఫీసులకు AC రూమ్స్ నెలవారి అద్దెకు. ✆ 92908 05154.

JOBS

Wanted Computer Operator, Godown Incharge, Auto Driver, for Sri Ashoka Enterprises, Moghalraj puram, Vijayawada. ✆ 99080 40043.

Hotel & Business Mgt College Required Vice Principal, BDM Faculty with MBA, Telecallers. Poranki, VJA. ✆ 75690 00166.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతముః 13000/- నుండి 16000/- వరకు ఇవ్వబడును (ఉచిత భోజనం, వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 23 నుండి 45 సంవత్సరముల మధ్య ఉండవలెను. వివరములకు సంప్ర: 92484 45628.

గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జ్ & క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతముః 14000/- నుండి 25000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 23 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు: 92484 45628.

Only for Retires: MNC Co లో వర్క్‌ఫ్రంహోమ్ కొరకు ఆల్‌రిటైర్డ్ VRS, Ex సర్వీస్ మెన్ కావలెను. Sal+PF+ESI కలవు. ✆ 63045 72665

జూనియర్ అకౌంటెంట్-Tally అనుభవం-జీతం: 15K-18K మరియు ఆఫీసు స్టాఫ్ 2 వీలర్ గలవారు సంప్ర. LIC కాలనీ, VJA. ✆ 92904 76666

బెంజిసర్కిల్ స్టెల్లాకాలేజ్ దగ్గర గైనకాలజీ హాస్పిటల్ కొరకు BHMS, BAMS, PHARM-D డ్యూటీ డాక్టర్స్ (F/M) నర్సులు IN HOUSE OT స్టాఫ్ (M/F) వాచ్‌మెన్ ఫ్యామిలీ 10వ తరగతి పాస్, అటెండర్స్ (ఆడ), సూపర్‌వైజర్స్ (M), PRO'S టూవీలర్ కలిగి ఉండాలి. ✆ 99894 62345.

ఆటోఫైనాన్స్ ఆఫీస్ నందు కంప్యూటర్ అనుభవం గల టెలికాలర్స్ (లేడీ) 15K, కలెక్షన్ ఎగ్జిక్యూటివ్స్ (డిగ్రీ 2 వీలర్) 25 వేల. ✆ 99495 58181, 81215 58181

WANTED
ప్రముఖ VYASA కాలేజ విజయవాడ నందు పనిచేయుటకు
➢ COUNCELLORS - 4
➢ TELE CALLERS - 10
➢ PRO'S - 8
➢ CLASS INCHARGES - 4
➢ COMPUTER OPERATORS - 2
కావలెను
✆ 9133 660 500 / 400

ACCOUNTING

Wanted Accountant in Aqua Company located in Undi, Near Bhimavaram. Qua: B.Com or MBA. Exp: 2 Years. Salary 25K to 40K. ✆ 99393 45699.

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616 ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికే కలదు.